విశాలాంధ్ర ప్రకాశం, బాపట్ల జిల్లాలు

బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా అచ్చయ్య యాదవ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల వైసిపి బీసీ సెల్ అధ్యక్షునిగా పోటు అచ్చయ్య యాదవ్‌ను మంత్రి సురేష్ ఓ కార్యక్రమంలో ప్రకటించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను తనకు అప్పగించిన మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిములపు సురేష్‌కు దన్య వాదాలు తెలిపారు. అనంతరం మంత్రి సురేష్‌కు శాలువాతో సత్కరించారు. తనకు ఇతటి అవకాశం కల్పించిన పార్టీకి, మంత్రి సురేష్‌కి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుశీల పిచ్చయ్య యాదవ్, కోట్ల సుబ్బారెడ్డి, మండల నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఏలూరి

విశాలాంధ్ర-యద్దనపూడి : బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువకులం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. కుప్పంలో జై యువగళం అంటూ లోకేష్ పాదయాత్రను ప్రారంభించగా పాదయాత్ర విజయవంతం కావాలని లోకేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు. యద్దనపూడి, మార్టూరు మండలాల నుంచి కుప్పం పలువురు టీడిపి నాయకులు కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు పాదయాత్రలో పాల్గొనేందుకు కుప్పం తరలివెళ్ళినారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సన్నిధి రాజారావు హేమ ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమీలియో హాస్పిటల్ కర్నూలు వారిచే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించ బడునని ట్రస్ట్ చైర్మన్ సన్నిధి కిషోర్ కుమార్ తెలిపారు. స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించబడునని తెలిపారు. కనుక కంటి సమస్యలున్నవారు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరిన ట్రస్ట్ ఫౌండర్ సన్నిధి కిషోర్ కుమార్ తెలిపారు.

ఘనంగా శ్రీ నారాయణస్వామి ఏకశిల విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆవరణంలో నారాయణస్వామి ఏకశిల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. నారాయణస్వామి దేవస్థానంలో శుక్రవారం గణపతిపూజ, గర్తపూజ, గర్తశ్యం విగ్రహ ప్రతిష్ట, స్నానప్రతిష్ట, జ్వాలాదర్శనం, బింబ దర్శనం, గో దర్శనం, సుదర్శనహెూమం, మహారుద్రహెూమం, బలిహరణ, పూర్ణాహుతి తదుపరి పామూరు చిమ్మట కార్తీక స్వామి పండితుల ఆధ్వర్యంలో మేళతాళాల మధ్య భక్తుల కోలాహలం శ్రీ నారాయణస్వామి ఏకశిల విగ్రహప్రతిష్ట జరిగింది. గత రెండు రోజుల నుంచి నారాయణస్వామి దేవస్థానం ఆవరణంలో చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సుమారు 16 లక్షల వ్యయంతో శ్రీ నారాయణస్వామి 12 అడుగుల రాతి ఏకశిల విగ్రహాన్ని పూజల అనంతరం ప్రతిష్ఠించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు మెంబర్లు శ్రీమతి జిలకర అంజనాదేవి, నల్లమడుగుల వైస్ సర్పంచి ముడిమాల నారాయణరెడ్డి మరియు దాతల ఆధ్వర్యంలో శిలాప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాలగొల్లు వెంకటేశ్వరరెడ్డి, అంబాల చిన్న వెంకటరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, జిలకర నారాయణమూర్తి, లక్ష్మయ్య జరిగింది.

భైరవకోనను సందర్శించిన న్యాయమూర్తి భారతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనను ప్రకాశం జిల్లా సెషన్స్ జడ్జి ఎ భారతి ఆమె కుమారుడు కనిగిరి జూనియర్ సివిల్‌జడ్జి భరత్‌చంద్ర దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం భైరవకోనను, జలపాతంను, త్రిముక దుర్గాంబ అమ్మవారిని, శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారికి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి ఎ భారతి వారి కుమారులు భరత్‌చంద్ర భైరవకోన ఆలయ విశిష్ట గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌పురం ఎస్ఐ అనీల్‌కుమార్, హెచ్‌ఎం పాడు ఎస్ఐ కృష్ణపావని, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకు సర్పంచ్ అభినందనలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం నూతన ఎస్ఐగా వచ్చిన అనీల్‌కుమార్‌ను మండలంలోని అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాస యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐ అనీల్‌కుమార్‌తో మాట్లాడుతూ సీఎస్‌పురం మండలం చాలా శాంతివంతమైన మండలమని, ఉద్యోగ బాధ్యతలు ఎస్ఐగా ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, నాయకులు తదితరులు ఎస్ఐని కలిసిన వారిలో ఉన్నారు.

'భారత్ బచావో' రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

ప్రజాసంఘాల నాయకులు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఫాసిజానికి వ్యతిరేకంగా భారత్ బచావో నినాదంతో ఈనెల 29న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు సంబం ధించిన గోడ పత్రికను కరపత్రాలను శుక్రవారం ఒంగోలులోనే మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు నేడు దేశంలో అమలు జరుపుతున్న హిందూ మతోన్మాద పాసిజాన్ని ఎదుర్కోకపోతే ప్రజల జీవన విధానం అత్యంత ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ప్రజా స్వామిక హక్కులు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత వర్గాలకు అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేయబడుతున్నాయని అన్నారు. నిర్బంధ చట్టాల ద్వారా ప్రజాస్వామ్యక శక్తుల గొంతులు నొక్కి వేయబడుతున్నాయని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో ఆర్థిక సామాజిక న్యాయం స్వేచ్ఛ సమానత్వం దక్కేలా పాలన ఉండాలని పార్టీలు పాల కులు, ప్రజలకు జవాబుతా రీతనంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నేటి పాలకులు పరిపాలన సాగిస్తున్నారని అసమానతలు కుల వివక్షత మత తత్వాన్ని పెంచి పోషిస్తున్నారని ప్రజల మధ్య వైషాల్యాలను రెచ్చగొడుతున్నారని అన్నారు. పాసిజాన్ని ఓడించి లౌకిక వాదాన్ని కాపాడుకోవాలని అన్నారు. విజయవాడలో జరిగే సదస్సులో అన్ని వర్గాల ప్రజలు మేధావులు పాల్గొని సద స్సును జయప్రదం చేయాలని కోరారు. వివిధ సంఘాల నాయకులు విప్లవ యువజన సంఘం రెడ్ స్టార్ రాష్ట్ర కన్వీనర్ భీమవరపు సుబ్బారావు, ఐఎల్‌పి రాష్ట్ర నాయకులు దాసరి సుందరం సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వీరభద్రా చారి డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఏఎల్ ప్రసాద్ కేఎన్‌పిఎస్ జిల్లా కార్యదర్శి జార్జి కార్మిక నాయకులు వేజెండ్ల శివరావు పరిటాల నరేంద్ర న్యాయవాది ఓపిడిఆర్ నాయ కులు పరిటాల వెంకటేశ్వర్లు అంబే ద్కర్ యువజన సంఘం నాయకులు శంకర్ దళిత నాయకులు ఏసు పోగు చంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీశైలం యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలి

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు, భక్తులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సోకార్యాలు కల్పించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదములవు సురేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దోర్నాలలోని బొగ్గరపు వారి కల్యాణ మండపంలో మార్కాపురం రెవిన్యూ డివిజన్ అధికారి సేతు మాధవన్ అధ్యక్షతన శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, డివిజన్ మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆది మూలపు సురేష్ మాట్లాడుతూ, సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాట్లాడుతూ, శ్రీశైలం వెళ్లే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయండి. అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశాలు, అధికారులకు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సమస్యను ఎప్పటి కప్పుడు పరీక్షించు కోవాలని తెలియజేశారు. ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. భక్తులకు మంచినీటి సౌకర్యము, ఏర్పాటు, చేయాలని, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని, అలాగే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, శ్రీశైలం వెళ్లే యాత్రలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీపీ గుమ్మా పద్మజ, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, జెడ్పిటిసి లతా బాయ్, తాసిల్దార్ ఏ వేణుగోపాలరావు, ఎండిఓ నాసర్‌రెడ్డి, ఈవో మోహన్‌రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

ఒంగోలులో భారీగా బైక్ ర్యాలీ

ఒంగోలులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-ఒంగోలు : నారా లోకేష్ 400రోజుల పాటు చేపట్టిన యువగళం పాదయాత్ర కు సంఘీభావంగా రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలో నారా లోకేష్‌కి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ పాదయాత్ర విజయవంతం కావాలి అని కోరుకుంటూ, అందరీ దేవుళ్ళ ఆశీస్సులు వుండాలని ర్యాలీ నిర్వహించారు. ముందుగా కోర్ట్ సెంటర్ నందు శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం నందు 108 కొబ్బిరికాయలు కొట్టి ర్యాలీని ప్రారంభించారు. తదుపరి జెఎంజె చర్చి నందు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం లో ర్యాలీ గా పాల్గొనడం జరిగినది, ర్యాలీగా మస్తాన్ దర్గా వద్ద దువా కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో వై వి సుబ్బారావు , శ్రీనివాస రావు , కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, గార్లపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్రెడ్డి, దయినేని ధర్మా, బండారు మదన్, టి. అనంతమ్మ, రావుల పద్మజ,టి. అరుణ, పోలవరపు వెంకట్రామయ్య, ఆర్ల వెంకట రత్నం, కె. కుసుమ కుమారి,నాలం నరసమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, కొల్లిపల్లి సురేష్, పెద్ద శెట్టి వరలక్ష్మి, నిడమానూరి పావని,పసుపులేటి సునీత, ఆవుల శ్రీను,చండి శ్యామ్,గుర్రాల రాజు విమల్, పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు,కపిల్ భాషా, గోన మేరీ రత్నకుమారి, నల్లమోతు రమేష్, తిప్పర్ల రవితేజ, బోడేపూడి శివప్రసాద్, అంబూరి శ్రీను,హఘయ్యరాజు,గోపు విరంజినేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆప్కో చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర ఆప్కో చైర్మన్‌గా నియమితులైన గంజి చిరంజీవిని చీమకుర్తి పట్టణానికి చెందిన చేనేత సొసైటీ పాలక వర్గ సభ్యులు, చేనేత సంఘం నాయకులు శుక్రవారం మంగళగిరిలోని ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత పరిశ్రమను ప్రోత్స హించేందుకు త్వరలో తగిన కార్యాచరణను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆప్కో చైర్మన్‌గా నియమించడం పట్ల వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి చేనేత సొసైటీ అధ్య క్షులు అవ్వారు ఆదినారాయణ, సభ్యుల సోమ యానాదిశెట్టి, కౌన్సిలర్ సోమా శేషాద్రి, కొండా వెంకట మెహన్‌రావు గుద్దంటి శ్రీనివాసరావు, కోట రాములు దొంతు సోమయ్య ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రకాశం జిల్లా, గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు ముత్తుముల యువసేన సభ్యులు తిరుపతి అప్పలాయగుంటలో ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలోని స్వామి వారికీ మరియు తిరుపతి పట్టణంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ రామిరెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర ఐటీడీపి ఇంచార్జ్ దూదేకుల దస్తగిరి, నియోజకవర్గ టీ.యన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు బొర్రా రాఘవేంద్ర యాదవ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సాయి, రాచర్ల మండల తెలుగుయువత అధ్యక్షులు సొంటం కళ్యాణ్‌రెడ్డి, వేములపాటి బాలు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆరుగాలం కష్టించి పంట పండించిన తదుపరి వచ్చే వరిగడ్డి పశుగ్రాసంగా ఉపయోగ పడుతుందని గంపెడాశతో వామిగా ఏర్పాటు చేసుకున్న వరిగడ్డి అగ్నికి ఆహుతై ఆ రైతుకు చివరకు పుట్టెడు దుఃఖం మిగిలినట్లు అయింది. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం మాధవరం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మాధవరం గ్రామానికి చెందిన జింకల ముసలారెడ్డి తనకు సంబంధించిన వరిగడ్డిని వామిగా వేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేక ఇతర కారణాల వల్ల వరిగడ్డి కి నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. ఇది గమనించిన గ్రామస్తులు దగ్ధమవుతున్న వరి గడ్డిని ఆర్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ వరిగడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో ఆ రైతు కుటుంబం పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది.

ప్రజాభిప్రాయ సేకరణ నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తాం

జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని ముద్దపాడు గ్రామ పరిసర ప్రాంతంలో తిరుమల సాయి గ్రానైట్స్ ఎక్స్పోర్ట్స్ ఇంపోర్ట్స్ బ్లాక్ గ్రానైట్ మైనింగ్ అనుమతికి దరఖాస్తు చేసుకోగా ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ముద్దపాడు గ్రామంలో పరివాహక ప్రాంత గ్రామస్తులతో ప్రజాభిప్రాయ సేకరణ సేకరించారు. కొంతమంది గ్రామస్తులు గ్రానైట్ పర్మిషన్‌కు అనుకూలంగా వ్యవహరించగా మరి కొంతమంది గ్రామస్తులు వ్యతిరేకంగా గ్రానైట్‌కు అనుమతి ఇవ్వద్దంటూ జెసికి విన్నవించుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తుల నివేదికను ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఉన్నతాధికారులు నివేదికను పరిశీలించి తదుపరి కార్యచరణ తీసుకుంటారని తెలియజేశారు. అనంతరం ముద్దపాడు గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. భూములు రీసర్వే తదితర అంశాలపై సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డిఓ సందీప్ కుమార్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు అధికారులు మండల రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాదవుల జిల్లా బహిరంగ మహాసభ సమావేశానికి ఆహ్వానం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవ సోదరుల సమావేశం అఖిల భారత యాదవ మహా సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు మేకనబోయిన గురు ప్రసాద్ అధ్యక్షతన గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శులు పల్లెబోయిన వెంకటరాజు, డాక్టర్ మొర్రి. పిచ్చయ్యలు హాజరయ్యారు. ఈ నెల 29 ఆదివారం సాయంత్రం 4 గంటలకు మార్కాపురం పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం నందు ప్రకాశం జిల్లా స్థాయి యాదవుల బహిరంగ మహాసభ సమావేశానికి గౌరవ మంత్రివర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, బీద మస్తాన్‌రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యాదవ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యాదమ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి యాదవ సోదరులందరూ ఈ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు గురు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి దేవస్థానం అధ్యక్షుడు ఒబిలిబోయిన వెంకటయ్య, ప్రిన్సిపాల్ సంద్యాల శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షులు బండి గోపాల్ 6 మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. హాజరైన యాదవ సోదరులందరూ ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు.

యువగళం విజయవంతం కావాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ నాయకులు నారా లోకేష్ తలపెట్టిన యువగలం పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగుదేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని మొగులూరు ఆంజనేయ స్వామి గుడి నందు యువగలం పాదయాత్ర విజయవంతం కావాలని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువత ఉద్యోగాలు ఉపాధి పొందాలంటే తెలుగుదేశం అధికారంలోకి వస్తే తప్ప మరో మార్గం లేదని వారు అన్నారు అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పి. బాలకొటిరెడ్డి, చందా బాలకాశిరెడ్డి, మాష్టాన్ సరీఫ్, మౌలాషా, ఆవుల మాలకొండా రెడ్డి, పల్నాటి గోపాల్ రెడ్డి, వెన్న రమణారెడ్డి, వేణు గోపాల్, మాజీ సర్పంచ్ మోపురి కోటేశ్వరరావు, బైసాని సుబ్రహ్మణ్యం, సోమిశెట్టి సుబ్బారావ్, చింతగుంట్ల నరేంద్ర,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మౌలాలి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలకోటయ్య, కీసరి రమణారెడ్డి, కె వెంకటేస్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనా వెంగటయ్య,గోకులం మాజీ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్‌లరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నెల్లూరు జిల్లా తెడ్డుపాడు గ్రామానికి చెందిన కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని సమీప బంధువు పులిచెర్ల సుబ్బారావు ధర్మపత్ని పద్మ దంపతుల కుమారుడు ప్రశాంత్ కుమార్, కొసరాజు శ్రీనివాసరావు దంపతుల కుమార్తె మాధురిల వివాహ వేడుకలు గుడివాడలోని అలంకృత ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా గురువారము రాత్రి పది గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పులిచెర్ల సుబ్బారావు దంపతులు పులిచెర్ల పేరయ్య దంపతులు పులిచెర్ల పుల్లయ్య దంపతులు గోగినేని నాగయ్య దంపతులు గోగినేని వెంకటేశ్వర్లు దంపతులు ఏలూరి విజయ చంద్రబాబు దంపతులు, గోగినేని వారి బంధుమిత్రులు పులిచెర్ల వారి బంధుమిత్రులు మరియు కుటుంబ సభ్యులు పచ్చవారి కుటుంబ సభ్యులు మేడేపల్లి వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కొమరోలు :

మండలంలోని అల్లినగరం పంచాయతీ నివాసం ఉంటున్న గోల్కొండ చాంద్ భాష కుమార్తె వివాహ కార్యక్రమం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. వారితో పాటు మండలం జడ్పీటీసీ సారె వెంకట నాయుడు, నాదెళ్ల వెంగయ్య చౌదరి, అల్లినగరం పంచాయతీ నాయకులు బంగారు. విశ్వరూపం, గోల్కొండ సుభాన్, ఎంపిటిసి జజాం.వెంకట రమణ, మాజీ ఎంపీటీసీ పుల్లా కేశవరాయుడు, వైస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలపై పగబట్టిన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వం గ్రామ పంచాయితీల పై పగబట్టినట్టుగా వ్యవహరిస్తుందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి ఆరోపించారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గాలను పనిగట్టుకుని నిర్వీర్యం చేస్తుంద న్నారు. పంచాయితీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయితీ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖలు, సిబ్బంది పంచాయితీ ఆధీనంలో పనిచేయాలన్నారు. ఇప్పటికే సచివాలయం వ్యవస్థ పంచాయితీలకు సమాంతర వ్యవస్తులుగా పంచాయితీల అధికారాలను హరిస్తుంటే, మరలా పంచాయితీలలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కార్యదర్శిని సమన్వయ కర్తలుగా నిర్ణయించడం చట్ట విరుద్ధమన్నారు. ఈ ప్రభుత్వం ఎందుకో అన్ని విషయాలులో చట్టవిరుద్ధ చర్యలకుఉత్సాహ పడుతుందన్నారు. అంతేకాక న్యాయస్థానాల పై,వాటి తీర్పులపై కూడా ఈ ప్రభుత్వానికి గౌరవం లేకపోవడం కూడా దురదృష్ట కరమన్నారు.గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యంను జగన్ రాజ్యంగా మారుతుందన్నారు. వేలకోట్లు పంచాయితీల నిధులు నిలువు దోపిడి ఒకవైపు, ఇలాంటి నిర్ణయాలతో అధికారాలు, హక్కుల దోపిడీ ఒకవైపు చేస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం తీరు మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామిరెడ్డి, ప్రసాదరావు, ఇమ్మన్యియేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పురస్కార గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాలను అందుకున్న గ్రహీతలకు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామాంజనేయులు, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రవి చంద్రారెడ్డి, దొనకొండ విద్యుత్ లైన్‌మెన్ టి.రాజ్‌కుమార్‌లను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. సన్మానించిన వారిలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, తహసీల్దార్ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ వసంతరావునాయక్, ఎంఈఓ సాంబశివరావు, ఈఓఆర్‌డీ డేవిడ్, జడ్‌పీటీసీ సుధాకర్, కోఆప్షన్ గఫార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు ఉన్నారు.

అక్రమ వెంచర్ల రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నా పట్టించుకోరా..?

పాలూరి రమణారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో మూడు సంవత్సరాలుగా అక్రమ వెంచర్ల దందా, ప్రభుత్వ భూముల ఆక్రమణ కొనుగోలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పాలూరి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి దర్శించే భవన్లో కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు పివి శేషయ్య, జిపి రామారావు, పందిటి మోహన్, డి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల అక్రమ వెంచర్లపై ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు యిటీవల చర్యలు తీసు కున్నారని, చట్టాన్ని అమలు చేయవలసిందిగా వెంచర్ యజమానులతో ఎమ్మార్వో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారని తెలిపారు.ఈ నెల జనవరి 19న ఎంపీడీవో కార్యా లయంలో కమిషనర్ అధ్యక్షతన అవగాహన సదస్సు పేరుతో రియల్ వెంచర్ యజమానులు, ప్రజా సంఘాల నాయకుల, లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. చట్టాన్ని ధిక్కరిస్తే వచ్చే పరిణామాలను అక్రమ వెంచర్లలో కొనుగోలు వలన కలిగే నష్టాలను వివరించారు. ఇక అక్రమ రిజిస్ట్రేషన్లకు తెరపడుతుందని నమ్మ పలికారు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ సర్వేనెంబర్ 210లోని అక్రమ వెంచర్ల ప్లాట్లకు జనవరి 24, 25 తేదీల్లో రిజిస్ట్రేషన్ చేశారు. అధికారులు మత్తు నిద్ర నటిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రంగా జరుగుచున్న ఈ వ్యవహారం స్థానిక ఆర్డిఓ దృష్టికి రాలేదా, చట్టం అమలుకు అధికారుల మధ్య సమన్వయానికి ఆర్డిఏ ఎందుకు పూనుకోలేదని ప్రశ్నించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు తక్షణమే ద ృష్టి సారించాలి.అక్రమాలకు తోడ్పడిన అధికారులను గుర్తించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

చోరీ కేసులో విషాదం
అనుమానితుడు ఆత్మహత్య
లాటీయే కారణంగా ప్రచారం ?

విశాలాంధ్ర-అర్ధవీడు : చోరీ కేసు విచారణ విషాదానికి దారితీసింది. ఓ నిండు ప్రాణం ఆత్మహత్యకు గురైంది. ఈ విచారకర సంఘటన భయాందోళనలు సృష్టించింది. ఈ నెల 22న మండలంలోని కాకర్ల గ్రామంలో బంగారం, నగదు చోరీకి గురైంది. ఈ మేరకు ఎస్సై వెంకటేశ్వర నాయక్ కేసు నమోదు చేశారు. అనంతరం అనుమానితులను విచారించి వదిలేశారు. మరునాడు మళ్ళీ తన భార్యను వెంటబెట్టుకొని విచారణకు వెళ్లిన అనుమానితుడు మండ్ల లక్ష్మయ్య వాస్మాయిల్ తాగాడు. పోలీస్ స్టేషన్ వద్దే తాగారని, లేదు దారిలోనే తాగి భార్యతో చెప్పాడని భిన్న వాదనలు వినిపించాయి. క్షత గాత్రుణ్ణి ఓ ప్రయివేట్ వాహనంలో మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఎవరు తరలించారనేది నిర్ధారణ లేదు. ఈ పరిణామం గురువారం చాపకింద నీరులా పాకింది. పోలీస్ వ్యవహారం కావడంతో గుంభనంగా చర్చ జరిగింది. కారణాలేంటనేదానిపై ఎవరికీ వారు అరా తీయడం మొదలయింది. ఇంతలో ఆత్మహత్యకు పాల్పడిన లక్ష్మయ్య వాయిస్తో ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. మొదటి రోజు విచారణలో తనను ఎస్సై, కానిస్టేబుల్ కొట్టారని, మళ్ళీ పిలిపించడంతో వాసమైల్ తాగానని లక్ష్మయ్య ఆ వీడియోలో చెప్పారు. గురువారం సాయంత్రం వరకు అతను ఆరోగ్యాంగా వున్నాడని తెలిసింది. మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యలో అనుమానితుడు మరణించారనే వార్త దవానంలా వ్యాపించింది. ఈ సందర్భంలో పోలీసుల వైఖరిని అనుమానించడం స్థానికంగా బలపడింది. ఈ క్రమంలో పోలీసులపై మరో ఆరోపణ వినిపించింది. తొలిరోజు విచారణ అనంతరం అనుమానితులను వదిలేసిన పోలీసులు ఆ రాత్రి కాకర్ల వెళ్లి తమ శైలిలో హెచ్చరించారని ప్రచారమూ సాగింది. ఈ నేపథ్యంలో 'విశాలాంధ్ర' ఎస్సైను స్పందన కోరింది. అనుమాని తులను విచారించిన మాట వాస్తవమే కానీ, మాన్ హ్యాండ్లింగ్ చేశామనడం అవాస్తవమని అన్నారు. అలాంటిది ఏదైనా ఉంటే మిగతా వారైనా చెబుతారని స్పష్టం చేశారు.

పోలవరంలో 104 వైద్య సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పోలవరం గ్రామంలో శుక్రవారం 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నందు నిర్వహించినట్లు వైద్యాధికారి బి.మధు శంకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైయస్సార్ హెల్త్ క్లినికల్ వద్ద ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా 64 రకాల మందులు 12 రకాల టెస్టులతో పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్కేయం యం సుభాని, ఏఎన్ఎం సుమతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారానికి మారం వెంకారెడ్డి

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రకాశం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా చీమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వైఎస్ఆర్సిపి నాయకులు మారం వెంకారెడ్డి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్పి మల్లిక గర్గ్ జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌తో పాటు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

యువకులు దేశభక్తితో మెలగాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని సూర్య నగర్ నందు భారతదేశ ఆర్మీలో 24 సంవత్సరాల పాటు సైనికునిగా పనిచేసి ఆర్మీలో ఉన్నత పదవులతో దేశ సేవ చేసిన చీమకుర్తి మండలం బూ దవాడ గ్రామానికి చెందిన మేదరమెట్ల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ప్రకాశం జిల్లా గిరిజన భవనం అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం, భారతదేశం భద్రత కోసం తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా 24సంవత్సరాల పాటు దేశ సేవ చేసి రిటైర్డ్ అయిన యం శ్రీనివాసరావు గొప్ప వ్యక్తి అని అన్ని సేవల్లో కల్లా దేశ సేవచేయడం చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కుంభ శ్రీనివాసరావు టీచర్ సిద్దివరపు పీటర్, పారిశ్రామికవేత్త కడియం కోటేశ్వరరావు, మాజీ వార్డు సభ్యులు చీరాల సుబ్బారావు, యల్ కోటేశ్వరరావు, కే.రమేష్,ఐ. కొండలరావు, అంగలకుర్తి చిరంజీవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

రంగుల బిల్లులు మింగేశారు...
- లబోదిబోమంటున్న కాంట్రాక్టర్
- కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ పంచాయతీకి రంగులేసిన కాంట్రాక్టర్ సొమ్మును అప్పటి కార్యదర్శి శింగరాజు మారుతీబాబు మింగేశారంటూ కాంట్రాక్టర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2020 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీలకు రంగులు మార్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలో శింగరాయకొండ పంచాయతీకి రంగులేసే కార్యక్రమాన్ని చెరుకూరి సాయిచంద్ అనే వ్యక్తికి అప్పగించారు. మొత్తం ఈఖర్చు 3లక్షల 48వేల 233 రూపాయలు కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సి ఉంది. పనిచేసిన వెంటనే పంచాయతీ కార్యదర్శి ఎంబుక్‌చేయడంతో పాటు త్వరలోనే బిల్లు చెల్లిస్తామని కూడా హామీ ఇచ్చారు.

అయితే సదరు రాంబాబు 2020మే నెలలో ఓచర్ నెంబరు 13తో ఆసొమ్మును డ్రాచేసుకుని మారుతీ ప్రసాద్ తీసేసుకున్నట్లు సాయిచంద్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈనిధులను సొంత సిఎఫ్ఎం ఎస్‌నెంబర్ ద్వారా డ్రా చేసికొని ఉంటారని సాయిచంద్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు అడిగినా తనకు రావాల్సిన బకాయిల విషయంలో స్పందించడం లేదని కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని సాయిచంద్ విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ ఎస్సైగా జి.కృష్ణపావని

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్ఎం పాడు మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి.కృష్ణపావని గురువారం ఒంగోలు పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ మలిక గర్గ్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. హనుమంతునిపాడు మండలంలో విధి నిర్వ హణలో అంకితభావంతో పనిచేస్తున్నటువంటి ఎస్సై కృష్ణపావనికి రెండవసారి కూడా ప్రశంసా పత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై.కృష్ణపావని మాట్లాడుతూ నేను పని చేస్తున్నటువంటి విధి నిర్వహణలో నాకు సహకరించిన మా పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

నేర నియంత్రణలో సీసీ కెమేరాలు కీలకం

ఎస్సై దాసరి రాజారావు

విశాలాంధ్ర-పొన్నలూరు : నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని పొన్నలూరు ఎస్సై దాసరి రాజారావు అన్నారు. కే అగ్రహారం సెంటర్ నందు దాతల సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎస్సై దాసరి రాజారావు పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన గ్రామంలోని దుకాణదారులు అభినందించారు. ఎస్సై రాజారావు మాట్లాడుతూ నేటి సమాజంలో నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను, అసాంఘిక కార్యకలాపాలను అరికట్ట వచ్చునని తెలిపారు. త్వరలోనే దాతల సహాయంతో గ్రామంలో మరికొన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పామూరులో సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ మంత్రి నారా లోకేష్ బాబు ప్రారంభించిన ఇవగలం పాదయాత్రకు ఎలాంటి ఆటంకములు కలగకుండా చూడాలని పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వమత ప్రార్థనలను చేశారు. స్థానిక టీడీపి కార్యాలయంలో తొలిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయం నుండి పాదయాత్రగా బయలుదేరి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలోనూ, సిఎస్పురం రోడ్డు ఉన్నంతకాలం దర్గాలో పూజలు చేసి,తర్వాత చర్చిలో ప్రార్థనలు చేశారు. నారా లోకేష్ ఇవగలం పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు ఎలాంటి ఆటంకము లేకుండా విజయవంతం కావాలని ప్రార్థనలు చేసినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి, తడికమళ్ళ సుబ్బారావు, పందిటి హరీష్, షేక్ కాజా రహమతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, గౌస్ బాషా, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, మండల రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, రవణమ్మ, మొబీనా మౌలాలి, ఈశ్వరమ్మ, ఆవుల రవణమ్మ, మహేష్ పాలపర్తి వెంకటేశ్వర్లు, రమణయ్య, ఆర్ఆర్ రఫీ, దేవరపు మాల్యాద్రి, నర్సింగ్ సాంబయ్య, గుంటుపల్లి శ్రీనివాసులు, హజరత్, సత్యము, కిషోర్, హరి పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన మానిటరింగ్ బృందం

విశాలాంధ్ర-కంభం : స్థానిక బాలికోన్నత పాఠశాలను శుక్రవారం అకడమిక్ మానిటరింగ్ బృందం సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన నిర్వహణ తీరును, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు వివరములను, పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళి కలు ఉపాధ్యాయుల దైనందినిలు, బోధనో పకరణాలను పరిశీలించారు. తరగతి వారీగా, సబ్జెక్ట్ వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయుల మాదిరి బోధనను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్నం భోజనాలను రుచి చూశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా చూడాలని, నైపుణ్యాభివృద్ధికి వినూత్న బోధనా పద్ధతులు పాటించాలనీ, విద్యార్థి కేంద్రీకృతంగా కృత్యాధార పద్ధతులను ప్రయోగిస్తూ బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా పర్యవేక్షక బృందం సభ్యులు కె.వెంకటరమణయ్య, వై.వీరనారాయణ, బి.పిచ్చిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్వారక తిరుమలలో జడ్పీటీసీ

విశాలాంధ్ర-తాళ్లూరు : జడ్పిటిసి మారం వెంకటరెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం ద్వారకా తిరుమలను దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా ద్వారకా తిరుమలలోని దేవదేవుని దర్శించుకుని మండల ప్రజలు బాగుండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిశెట్టిని సన్మానించిన జేసీఎస్ మండల కన్వీనర్

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్రను శుక్రవారం జేసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తనకు జేసీఎస్ మండల కన్వీనర్‌గా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ మద్దిశెట్టి రవీంద్రను శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మద్దిశెట్టి రవీంద్ర మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తూ, బాగా పనిచేసి, మంచి పేరు తీసుకురావాలని యాడిక శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, దోసకాయల పాడు ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, తూర్పు గంగవరం ఉపసర్పంచ్ వై కాశిరెడ్డి, తూర్పు గంగవరం సచివాలయ జెసిఎస్ కన్వీనర్ తూము రవికుమార్, గ్రామ పంచాయితీ సభ్యులు తోట కృష్ణ, గ్రామ వైసిపి నాయకులు వై కొండారెడ్డి పాల్గొన్నారు.

హాస్టల్‌కు వాటర్ ట్యాంకు బహూకరణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ గ్రామంలో గల ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహానికి 1000 లీటర్ల సామర్థ్యం గల నీళ్ల సింటెక్స్ ట్యాంకును మండల జడ్పిటిసి సభ్యులు తాతపూడి మోజెస్ రత్నం రాజు, ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు బహూకరించారు. శుక్రవారం ఎస్సీ బాలుర వసతి గృహానికి చేరుకొని హాస్టల్ వార్డెన్ భూమా నరసింహారావుకు మంచి నీటి ట్యాంకును అందజేశారు. జడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్‌ను బహూకరించడం జరిగిందన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పువ్వాడి కళ్యాణ మండపం నందు షేక్ మహబూబ్ బాషా మహబూబ్ జానీ ఏకైక కుమారుడు షేక్ గయాజ్ వివాహ వేడుకలు గురువారం వైభవముగా జరిగాయి. వేడుకలకు కనిగిరి శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, షేక్ చాంద్ బాషా, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాదర్ బాషా, సీనియర్ నాయకులు కల్లూరు రామిరెడ్డి, నాలుగో ఎంపిటిసి షేక్ అబ్దుల్, ఆకుపాటి రమణయ్య, నీరుకట్టు నాయబ్ రసూల్, గాడి మహేంద్ర పాల్గొన్నారు.

పసి మనసుల్లో చిన్ననాటి నుంచే సేవా దృక్పథం అలవర్చాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : చిన్ననాటి నుంచే పిల్లలకు తల్లి దండ్రులు సేవా దృక్పథం అలవర్చాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. శుక్రవారం చిన్నారి ఆర్యన్ రామ్ ఆధ్వర్యంలో శివం ఫౌండేషన్ సంచార వాహనం ద్వారా నగరంలోని పలు ప్రాంతాల్లో 200 మందికి పైగా అనాధలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా రచయిత డాక్టర్ మొగిలి దేవ మాట్లాడుతూ పసి మనసుల్లో ఏ విత్తు నాటుతామో అదే పెద్దయ్యాక చిగురిస్తుందన్నారు. పెద్దలు ప్రేమను, సేవా భావం, మానవత్వం పంచితే ఆ చిన్నారులు సమాజానికి ప్రేమను పంచుతారన్నారు. దానికి నిదర్శనమే అనాధలకు శుక్రవారం చేసిన అన్నదానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ రామ్ తల్లిదండ్రులు దీప్తి సిద్ధు గుంటుపల్లి, కొసూరి శ్రీదేవి, తన్నీరు సురేష్, రామకృష్ణ, హజరయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న నాయబ్ రసూల్

విశాలాంధ్ర-కంభం : కంభం నివాసి షేక్ నాయబ్ రసూల్ మార్కాపురం కరెంట్ ఆఫీసులో లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ నాయబ్ రసూల్‌కు ఉద్యోగ అవార్డును కేవి జి సత్యనారాయణ సూపరిడెంట్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ వారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రము అందుకోవడం జరిగినది. ఇలాంటి ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రములు ఇంకా అవార్డులు అందుకోవాలని పదోన్నతులు సాధించాలని మనసారా కోరుకుంటున్నామని కంభం ఎంపీటీసీ-2 ఎస్ఎండి రఫీ, కంభం అర్బన్ కాలనీ 18వ వార్డు మెంబర్ డాక్టర్.సద్దాం హుస్సేన్, మరియు స్నేహితులు, బంధువులు,మార్కాపురం ,కంభం కరెంట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

యువ గళం విజయవంతం కావాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర కార్యక్రమం విజయవంతం కావాలని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర 400 రోజులలో 4000 కిలోమీటర్లు విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఈ పాదయాత్ర పూర్తిచేయాలని గ్రామంలోనే ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. 101 కొబ్బరికాయ కొట్టారు. అలాగే రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బియన్ విజయ్ కుమార్‌ని అత్యధిక మెజారిటీతో గెలిచే విధంగా కృషి చేస్తామని అన్నారు. టిడిపి గ్రామ మాజీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, కే సెల్వం, గ్రామ సీనియర్ నాయకులు గోగినేని ఆంజనేయులు, సాదినేని ఆంజనేయులు, బెల్లం హరిబాబు, పిన్నక శ్రీకాంత్, కొంజేటి రామకృష్ణ, కొప్పర్తి నాగేశ్వరరావు, బెల్లం శ్రీనివాసరావు, ఆదిశేషు, ఉప్పుగుండూరు రాము, నక్కల శ్రీకాంత్, జాగర్లమూడి నాగేశ్వర రావు, బెల్లం సుబ్బారావు, బెల్లం ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటనలో భాగంగా పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ సబ్‌స్టేషన్లను సందర్శించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు విద్యుత్ సబ్‌స్టేషన్ సందర్శించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా సరఫరా అవుతున్న కరెంటు గురించి ఏఈ జే భూరాజు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై అంజిరెడ్డి, గ్రేస్ ఇవాంజెలిన్ పీఈటి రాముడు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సూరిబాబుకి అభినందన సభ

విశాలాంధ్ర-గిద్దలూరు : గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ విభాగానికి గాను ఉత్తమ డాక్టర్ అవార్డును గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబుకి ప్రభుత్వ జిల్లా గణతంత్ర వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడమైనది. ఈ సందర్భంగా గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది డాక్టర్ సూరిబాబుకి ఆసుపత్రిలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా గిద్దలూరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా గర్భిణీ స్త్రీలకు ఫిజియోథెరపీ చికిత్స ఏర్పాటు చేయడం, టిబి పేషెంట్లకు మరియు ఎయిడ్స్ పేషెంట్లకు అత్యుత్తమ చికిత్స అందించడం వంటి సేవలకు గుర్తింపుగా మరియు స్వతహాగా ఒక అనస్థటిస్ట్ గానే కాకుండా ఇదివరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు అధిక సంఖ్యలో చేసి ఉన్న కారణంగా ఆయన సేవలను ప్రభుత్వము గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగింది.

అలసత్వంతో అభివృద్ధి దూరం : ఎంపీపీ బొరిగొర్ల

విశాలాంధ్ర-దొనకొండ: అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వంతో మండల అభివృద్ధి దూరమవుతుందంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 2023-24లో ప్రణాళికలు సిద్ధం చేసుకుని అవసరమైన నిధులు సమకూర్చుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఇందుకు గాను మండలంలో సమస్యలను గుర్తించటం, గత సమావేశంలో తెలిపిన సమస్యలపై స్పందించటం, వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అలసత్వాన్ని విడనాలని ఎంపీపీ కోరారు. విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు సభకు గైర్హాజరు కావటంతో వారికి మెమో ఇవ్వాలని ఎంపీడీఓ వసంతరావునాయక్‌ను ఎంపీపీ ఆదేశించారు. ఇప్పటికే మండలంలో 13480 రేషన్ కార్డులు ఉన్నాయని, వాటిలో ఏమైనా మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్, తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, జడ్‌పీటీసీ యం.సుధాకర్, వైస్ ఎంపీపీ వద్లమూడి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ షేక్.గఫార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అర్ధవీడు : ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను సత్వరమే పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఎస్సి కె లక్ష్మిరెడ్డి అన్నారు. మండలంలో ఆయన శుక్రవారం పర్యటించారు. బొల్లుపల్లి, పాపినేని పల్లె ఇళ్ల నిర్మాణాలను పరిశీ లించారు. పాపినేనిపల్లెలో ఉర్దూ పాఠశాల భవనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా నిర్మాణం పూర్తి చేసిన వెంటనే బిల్లులు పడతాయని అన్నారు. ముందస్తు నిధులు లేకపోతే డ్వాక్రా రుణాలు పొందే అవకాశం కలిపించామన్నారు. బిల్లులు పడిన వెంటనే తిరిగి చెల్లించే సదుపాయం ఉందన్నారు.

మాజీ మంత్రి శిద్దాను కలిసిని కరూర్ వైశ్యబ్యాంక్ ఎండీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావుని మరియు యువ పారిశ్రామిక వేత్త, జ్యోతి గ్రానైట్ ఎక్స్పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా

కలసిన కరూర్ వైశ్యబ్యాంక్ ఎమ్.డి.బి.రమేష్ బాబు. మీట్ ది కస్టమర్ కార్యక్రమంలో భాగంగా బి.రమేష్ బాబు శిద్దా సుధీర్ కుమార్‌ని కలిసి జ్యోతి గ్రానైట్ సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి గ్రానైట్ సిఓఓఎమ్ శివరామ్, రమేష్ బాబుకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

చెరకులో యాజమాన్య పద్ధతులతో అధిక లాభం

విశాలాంధ్ర-తాళ్లూరు : చెరకు పంట సాగులో రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే అధిక లాభాలు పొందవచ్చు అని మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన నాగంబొట్లవారిపాలెం గ్రామంలో చెరకు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చెరకు పంట నాటిన దగ్గర నుండి నరికేంతవరకు వివిధ రకాల పురుగులు ఆశించి పంటను నష్టం కలిగిస్తాయని ఆయన అన్నారు. చెరకు పంట నాటిన తొలి దశలో పీక పురుగు, కాండం తొలిచూపురుగు వ్యాపించే అవకాశం ఉందని దీనివల్ల పంట నష్టం జరుగుతుందని ఆయన అన్నారు.